క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు పొన్నాడ పరామర్శ



ఇంజరంలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పొన్నాడ సతీష్‌కుమార్

తాళ్లరేవు: ఇంజరం పంచాయతీలో పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ గురువారం పరామర్శించారు. సతీ వియోగంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త కర్రి చిట్టిబాబును పరామర్శించారు. ఇటీవల పార్టీ కార్యకర్త కర్రి శ్రీనివాస్ మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, కాట్రేనికోన జెడ్పీటీసీ నేల కిషోర్, సర్పంచ్ ముద్దన వెంకట శివరామప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు కోరుకొండ కిరణ్‌కుమారి, పబ్లిసిటీ వింగ్ రాష్ట్ర సెక్రటరీ వల్లభుని దొరబాబు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు పందిరిపల్లి రాజేష్, దడాల జగదీష్, వెంటపల్లి నూకరాజు, పెయ్యల కొండబాబు, కోరుకొండ చంటి, మోకా మధుబాబు, కామాడి భైరవమూర్తి, అమలాపురపు రాజు, గంజా శ్రీనివాస్, కోరుకొండ అప్పారావు, ఊడా శ్రీనివాస్, నాగిడి రామాంజనేయులు, పల్ల సర్వయ్య, సరెళ్ల చినరాజా తదితరులు ఉన్నారు.

చెకుముకి పోస్టర్ ఆవిష్కరణ

యానాం: జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను గురువారం విద్యా శాఖాధికారి పంపన ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. స్థానిక విద్యా శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జేవీవీ జిల్లా పర్యావరణ కమిటీ కన్వీనర్, జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ, జేవీవీ 35 ఏళ్లుగా విద్యార్థులల్లో సైన్స్, చదువు పట్ల ఆసక్తి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. యానాం కమిటీ అధ్యక్షుడు ఆనాల వీరభద్రరావు మాట్లాడుతూ, ఈ నెల 18న పాఠశాల స్థాయిలో, నవంబర్ ఒకటిన బ్లాక్ లెవెల్‌లో, 23న జిల్లా స్థాయిలో, డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తారని వివరించారు.

అత్త మెడలో బంగారు నగ లాక్కున్న అల్లుడి అరెస్ట్

అమలాపురం టౌన్: చెడు వ్యసనాలకు లోనై భార్యను వేధిస్తుండమే కాకుండా అత్త మెడలో బంగారు నగ లాక్కెళ్లిన అమలాపురం పట్టణం కల్వకొలను వీధికి చెందిన గునిశెట్టి నాగబాబును పట్టణ పోలీసులు గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. నాగబాబు నుంచి అత్త మెడలో నగను లాక్కుని వెళ్లిన క్రమంలో రెండు కాసుల బంగారు నగను రికవరీ చేసినట్లు పట్టణ సీఐ పి.వీరబాబు తెలిపారు. కల్వకొలను వీధికి చెందిన అత్త అడపా ఉమా మహేశ్వరి ఫిర్యాదు మేరకు అల్లుడు నాగబాబును అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఒకే వీధిలో అల్లుడు నాగబాబు, అత్త ఉమా మహేశ్వరి ఉంటున్నారు. డ్రైవర్‌గా పనిచేసే నాగబాబు తాగుడికి బానిసై భార్య సత్యలక్ష్మిని తరచూ వేధిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 6వ తేదీ రాత్రి 11 గంటలకు అత్త ఉమా మహేశ్వరితో గొడవ పడి ఆమె మెడలోని బంగారు నగను లాక్కుని పరారయ్యాడు.

అక్రమార్కులకు అడ్వాన్స్ దివాళీ

- పుట్టగొడుగుల్లా బాణసంచా అక్రమ విక్రయ దుకాణాలు
- బిల్లులు లేకుండా అధిక ధరలకు అమ్మకాలు!
- లైసెన్స్‌లు లేకుండా చెలరేగిపోతున్న వైనం

కాట్రేనికోన: బాణసంచా సామగ్రి విక్రయించే అక్రమ వ్యాపారులకు రెండు వారాలకు ముందే దీపావళి పండగ వచ్చేసింది. బాణసంచా విక్రయించే వ్యాపారులు ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా, బాణసంచా సామగ్రిని అక్రమంగా నిల్వలు చేస్తున్నారు. ప్రతి ఏటా దీపావళికి బాణసంచా అక్రమ విక్రయ కేంద్రాలు మండలంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రభుత్వం నుంచి లైసెన్సు పొందిన షాపులతో పాటు, వాడవాడలా దీపావళి బాణసంచా సామగ్రి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా, కుటీర పరిశ్రమలా అక్రమంగా బాణసంచా తయారు చేస్తున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్లకు అలవాటు పడిన కొందరు అధికారుల అండదండలతో, లైసెన్సులు పొందిన వ్యాపారులు అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. బాణసంచా విక్రయించే వ్యాపారులు ప్రభుత్వం నుంచి అనుమతులతో పాటు, విశాలమైన ప్రదేశాల్లోనే బాణసంచా విక్రయించాలి. అమ్మకాలు చేపడుతున్న ప్రాంతంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నీరు, ఇసుక, ఇతర అగ్ని నిరోధక సామగ్రి అందుబాటులో ఉంచుకోవాలి. అగ్నిమాపక సిబ్బంది ఫోన్ నంబర్లను అక్కడ ప్రదర్శించాల్సి ఉంటుంది. దుకాణాల వద్ద వ్యాపారులు విక్రయ ధరల పట్టీ ఏర్పాటు చేయకపోవడంతో కొనుగోలుదారుల జేబులకు భారీగా చిల్లుపడుతోంది. వ్యాపారులతో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు కొందరు తెరవెనుక కుదుర్చుకున్న ఒప్పందాల కారణంగా మిన్నుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. కాట్రేనికోనలో అక్రమ నిల్వలు ఉన్నాయనే సమాచారంతో పోలీసులు ఇటీవల జరిపిన దాడుల్లో భారీఎత్తున బాణసంచా సామగ్రి లభించాయి. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు అక్రమంగా నిల్వ ఉంచి, అమ్మకాలు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.



కాట్రేనికోనలో పోలీసులు భారీగా స్వాధీనం చేసుకున్న బాణసంచా. చిత్రంలో వ్యాపారి

అక్రమ నిల్వలు చట్టరీత్యా నేరం



దీపావళి బాణసంచా ప్రభుత్వ అనుమతులు లేకుండా అమ్మకాలు, తయారు చేయడం చట్టరీత్యా నేరం. బాణసంచా లైసెన్స్ పొందిన వ్యాపారులు తమకు కేటాయించిన ప్రాంతంలో దుకాణాలు పెట్టుకోవాలి. అగ్ని నిరోధక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి. అక్రమ నిల్వలుంటే కేసులు నమోదు చేస్తాం. లైసెన్స్‌లు పొందిన వ్యాపారులు రక్షణ చర్యలు పాటిస్తూ, స్టాక్ నిల్వలు, అమ్మకాల పత్రాలు కచ్చితంగా ఉంచుకోవాలి. దుకాణాల వద్ద విక్రయ ధరల పట్టిక ఏర్పాటు చేయాలి.

– వి.అవినాష్, ఎస్సై, కాట్రేనికోన

లైసెన్సుకు నిబంధనలు

బాణసంచా వ్యాపారులు లైసెన్స్ పొందేందుకు వారి గుర్తింపు పత్రం, అద్దె ఒప్పంద ప్రతం, అద్దెకిచ్చిన యజమాని నుంచి ఎన్‌ఓసీ ఉండాలి. ఏపీ ప్రభుత్వ సేవల పోర్టల్‌లో బాణసంచా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. పోలీసు, పురపాలక సంఘం కమిషనర్, అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులను సంప్రదించాలి. బాణసంచా నిల్వ, విక్రయానికి సంబంధించిన పత్రాలను వ్యాపారుల వద్ద అందుబాటులో ఉంచుకోవాలి.



వివిధ రకాల బాణసంచా (ఫైల్)

ధరల బోర్డుల ఏర్పాటు

దుకాణాల వద్ద కచ్చితంగా బాణసంచా విక్రయ ధరలతో ఉన్న బోర్డులు పెట్టి, కొనుగోలుదారులకు విక్రయ బిల్లులు ఇచ్చేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. బాణసంచా అక్రమంగా అమ్ముతున్న వ్యాపారులతో పాటు, ప్రభుత్వం నుంచి లైసెన్స్ పొందిన వ్యాపారులు ఇష్టారాజ్యంగా ప్రతి ఏటా అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. బాణసంచా తయారీ కేంద్రం నుంచి ప్యాకింగ్‌పై ఎమ్మార్పీ కంటే అధిక ధరలు ముద్రించి ఉండటంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారు. వ్యాపారులు కొంత సరకుకు మాత్రమే బిల్లులు చెల్లించి, ఏ విధమైన జీఎస్టీ చెల్లించకుండా, అధిక మొత్తంలో దిగుమతులు చేసుకోవడం, కొనుగోలుదారులకు ఏవిధమైన బిల్లులు లేకుండా అమ్మకాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

కార్యకర్తలకు అండగా డిజిటల్ బుక్

- వైఎస్సార్ సీపీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కుడుపూడి



డిజిటల్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వరబాబు తదితరులు

అమలాపురం రూరల్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, సానుభూతిపరులపై రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు పార్టీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు కుడుపూడి వెంకటేశ్వరబాబు అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు అమలాపురం ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి నివాసంలో డిజిటల్ బుక్‌ను రూరల్ అధ్యక్షుడు గుత్తుల చిరంజీవిరావు, జెడ్పీటీసీ పందిరి శ్రీహరిరామ్‌గోపాల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పోలీసులు తీరు మార్చుకోవాలని, వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించిన పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడానికే రెడ్ బుక్ తీసుకొస్తే, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన డిజిటల్ బుక్ కార్యకర్తలకు రక్షణగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాలమూరి బాలకృష్ణ, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సూదా గణపతి, సర్పంచ్‌లు దాసరి అరుణ, చెల్లుబోయిన నాని, ఎంపీటీసీ సభ్యులు చొల్లంగి సుబ్బిరామ్, రేవు శ్రీను, వాసంశెట్టి శ్రీను, ముసలి స్వర్ణరాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సరెళ్ల రామకృష్ణ, కరేళ్ల రమేష్‌బాబు, ములపర్తి సత్యనారాయణ, రాయుడు బాల తదితరులు పాల్గొన్నారు.

బాణసంచా తయారీ కేంద్రాల తనిఖీ



చల్లపల్లిలో బాణసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, అధికారులు



అమలాపురంలో బాణసంచా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీవో, డీఎస్పీ తదితరులు

అమలాపురం టౌన్: అమలాపురం అర్బన్, రూరల్ మండలాల్లోని నాలుగు బాణసంచా తయారీ కేంద్రాలను ఆర్డీవో కొత్త మాధవి, డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. లైసెన్స్ తయారీ కేంద్రాలైన ఈ నాలుగు చోట్ల అగ్నిమాపక నిబంధనలు, జాగ్రత్తలపై ఆరా తీశారు. పట్టణంలో మున్సిపల్ కాలనీ, పేరూరులో, రూరల్ మండలంలో తాండవపల్లి, నడిపూడిలోని తయారీ కేంద్రాలను వారు పరిశీలించారు. ఆయా కేంద్రాల లైసెన్స్‌లను తనిఖీ చేశారు. నిబంధనలు, జాగ్రత్తలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తయారీదారులను ఆర్డీవో, డీఎస్పీ హెచ్చరించారు. రాయవరం మండల కొమరిపాలెంలో బుధవారం జరిగిన ప్రాణ, ఆస్తి నష్టం క్రమంలో కలెక్టర్ మహేష్‌కుమార్ జిల్లాలోని బాణసంచా కేంద్రాలను విస్తృత తనిఖీలు చేసేందుకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా అగ్ని మాపకాధికారి పార్థసారథి, అమలాపురం అగ్ని మాపక దళాధికారి ఎం.రాజాతో ఆర్డీవో, డీఎస్పీలు ఈ కేంద్రాల వద్దే చర్చించారు. నాలుగు కేంద్రాల నిర్వాహకులకు అధికారులు పలు సూచనలు చేశారు. బాణసంచా విక్రయ కేంద్రాన్ని కూడా తనిఖీ చేశారు. డివిజన్‌లో లైసెన్స్ పొందిన లిస్టును ఆర్డీవో తనిఖీ చేశారు. బాణసంచా తయారీ కేంద్రాల వద్ద కార్మికులకు భద్రత, రక్షణపై శిక్షణ ఇవ్వాలని తయారీ కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీల్లో అగ్ని మాపకాధికారి రాజా, పట్టణ, రూరల్ సీఐలు పి.వీరబాబు, డి.ప్రశాంత్‌కుమార్, తహసీల్దార్ పలివెల అశోక్‌ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.

చల్లపల్లిలో...

ఉప్పలగుప్తం: మండలంలోని చల్లపల్లి పంచాయతీ పరిధిలో బాణసంచా తయారీ కేంద్రాన్ని గురువారం ఆర్డీవో కె.మాధవి ఇతర అధికారులతో కలసి పరిశీలించారు. బాణసంచా తయారీలో అప్రమత్తంగా వ్యవహరించాలని, అధికారులు సూచించే వరకూ తయారీ కేంద్రాన్ని మూసివేయాలని ఆర్డీవో నిర్వాహకులకు సూచించారు. డీఎస్పీ టీఎస్ ఆర్‌కే ప్రసాద్, జిల్లా అగ్నిమాపకాధికారి పార్థసారథి, తహసీల్దార్ వీఎస్ దివాకర్, సీఐ ప్రశాంత్‌కుమార్, ఫైర్ ఆఫీసర్ రాజా, ఎస్సై సీహెచ్ రాజేష్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఉన్నారు.

ప్రజా పోరాట ధీరుడు జక్కంపూడి

- ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, మాజీ మంత్రి విశ్వరూప్, మాజీ ఎంపీ అనురాధ శ్రద్ధాంజలి
- నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



జక్కంపూడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న విశ్వరూప్, డాక్టర్ శ్రీకాంత్ తదితరులు



జక్కంపూడి విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న సూర్యనాయణరావు, అనురాధ, నాయకులు

అమలాపురం టౌన్: ప్రజా సమస్యలపై దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు ఎన్నో పోరాటాలు చేసిన ధీరుడని, ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ అమలాపురం పార్లమెంటరీ నియోజకర్గ కో–ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ అన్నారు. జక్కంపూడి వర్ధంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ మార్గ్‌లోని ఆయన విగ్రహానికి విశ్వరూప్ గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు, మాజీ ఎంపీ చింతా అనురాధ, అమలాపురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్, పార్టీ నేతలు ఆయన విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్సీ కుడుపూడి, మాజీ ఎంపీ అనురాధ, డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, జక్కంపూడి అమరులైనా ఆయన అందించిన సేవలు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు సంసాని బులినాని, గుత్తుల చిరంజీవిరావు, అల్లవరం ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జిల్లా అనుబంధ కమిటీల అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర, తోరం గౌతమ్ రాజా, జిల్లెళ్ల రమేష్, మిండగుదటి శిరీష్, జాన గణేష్, సూదా గణపతి, కముజు రమణ, రాష్ట్ర మున్సిపల్ విభాగం సహాయ కార్యదర్శి గొవ్వాల రాజేష్, నియోజకవర్గ యూత్ కమిటీ అధ్యక్షుడు దూడల ఫణి, పట్టణ, మండలాల అనుబంధ కమిటీల నాయకులు కల్వకొలను ఉమ, కేతా భానుతేజ, విత్తనాల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పలువురికి విశ్వరూప్ పరామర్శ

అస్వస్థతకు గురై అమలాపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ నాయకుడు పినిపే జయరాజ్ తండ్రి లక్ష్మణరావును మాజీ మంత్రి విశ్వరూప్, డాక్టర్ శ్రీకాంత్ పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ కొండేపూడి సత్యనారాయణను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు కూడా వారిని పరామర్శించారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి



విశ్వరూప్, శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న కౌన్సిలర్ రాజేష్, నాయకులు



గెద్దం కిరణ్‌ను దుశ్శాలువాతో సత్కరిస్తున్న మాజీ మంత్రి, కో–ఆర్డినేటర్



మానే శ్రీనును సత్కరిస్తున్న విశ్వరూప్, శ్రీకాంత్

- పదవులు పొందిన నేతలకు విశ్వరూప్, శ్రీకాంత్ సత్కారం

అమలాపురం రూరల్/ఉప్పలగుప్తం: పదవులు పొందిన నాయకులు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మాజీ మంత్రి, పార్టీ పార్లమెంటరీ కో–ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ అన్నారు. భట్నవిల్లిలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఇటీవల పార్టీలో పదవులు పొందిన నాయకులు మర్యాదపూర్వకంగా విశ్వరూప్‌తో పాటు, అసెంబ్లీ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు దొంగ నాగసుధారాణి, మున్సిపల్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, కౌన్సిలర్ గొవ్వాల రాజేష్, గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మానే శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గెద్దం కిరణ్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా వీరందరికీ విశ్వరూప్, శ్రీకాంత్‌లు దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, ఎంపీపీ యిళ్ల శేషారావు, జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు, రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు సంసాని నాని, కౌన్సిలర్ దొమ్మేటి రాము, సర్పంచ్‌లు చెల్లబోయిన నాని, సర్పంచ్ పెయ్యిల రాజ్‌కుమార్, వివిధ విభాగాల ప్రతినిధులు మట్టపర్తి నాగేంద్ర, పొగాకు శ్రీను, దూడల ఫణి, బద్రి బాబ్జి, లంకే శ్రీను, కముజు రమణ, ఈతకోట శ్రావణ్, మేడిశెట్టి సూరిబాబు, కొలగాని నాయుడు, రేవు రాజేష్, ముత్తాబత్తుల సురేష్, జొన్నాడ మహాలక్ష్మి, లంకే చిరంజీవి, పెయ్యిల రమణ, అంబటి శ్రీను, కారెం దుర్గారావు, మూదే దుర్గబాబు తదితరులు పాల్గొన్నారు. మానే కృష్ణ, మానే దుర్గ, యాళ్ల చిన్నా, మానే కిషోర్, మానే దుర్గారావు, రాయపురెడ్డి నాగు, మానే రాంభక్త, మానే తేజ, సలాది సాయి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణ కామేశ్వర్ సేకరించిన కొన్ని స్టాంపులు

స్టాంపుల సేకరణ... విజ్ఞాన విశ్లేషణ

- పోస్టల్ ఫిలటలీ డేలో కృష్ణకామేశ్వర్ ప్రదర్శన



కాకినాడ ఫిలటలీ డేలో కృష్ణకామేశ్వర్ సేకరించిన స్టాంపుల ప్రదర్శనను తిలకిస్తున్న ప్రజలు

అమలాపురం టౌన్: స్టాంపుల సేకరణ అంటే ఓ అభిరుచి మాత్రమే కాదు. దేశ చరిత్రలోని ముఖ్య ఘట్టాలను స్టాంపుల రూపంలో సూక్ష్మంగా విశ్లేషించే విజ్ఞాన మార్గం. అమలాపురం భూపయ్య అగ్రహారానికి చెందిన స్టాంపుల సేకరణకర్త పుత్సా కృష్ణ కామేశ్వర్ ఇదే విజ్ఞానాన్ని అందించేందుకు యత్నిస్తున్నారు. ఏటా జరిగే పోస్టల్ వారోత్సవాల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కృష్ణకామేశ్వర్ చేసిన స్టాంపుల సేకరణను అధికారులు సద్వినియోగం చేసుకుంటారు. ఈ ఏడాది పోస్టల్ వారోత్సవాల్లో భాగంగా కాకినాడ సూర్య కళా మందిర్‌లో ఫిలటలీ డే సందర్భంగా బుధ, గురువారాల్లో కృష్ణ కామేశ్వర్ స్టాంపుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. 1947 నుంచి భారత దేశంలో అనేక ముఖ్య ఘట్టాలకు సంబంధించిన స్టాంపులను కృష్ణ కామేశ్వర్ సేకరించారు. ఇంత వరకూ 290 మినియేచర్ పత్రాలను, విదేశాలకు చెందిన ఐదు వేలకు పైగా స్టాంపులను సేకరించారు. స్టాంపుల సేకరణలో కృష్ణ కామేశ్వర్ 2024, 2025ల్లో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులు సాధించారు.

పాతికేళ్లుగా ఇదే అభిరుచి



నేను పాతికేళ్లుగా స్టాంపుల సేకరణలో నిమగ్నమయ్యాను. స్టాంపుల సేకరణ అంటే నాకు అభిరుచి. ఇప్పటిదాకా పోస్టల్ శాఖ నిర్వహించిన ఫిలటలీ డేల్లో ఐదు ప్రదర్శనలు ఇస్తే, 35 వరకూ స్టాంపుల ప్రదర్శనలు ఇచ్చాను. స్టాంపుల సేకరణతో ప్రపంచ దేశాల్లో ముఖ్యంగా మన దేశంలో జరుగుతున్న ముఖ్య ఘట్టాలు తెలియడమే కాకుండా, స్టాంపుల రూపంలో ప్రజలకు సూక్ష్మ సమాచారం అందిస్తున్నానన్న సంతృప్తి ఉంది.

– పుత్సా కృష్ణకామేశ్వర్, స్టాంపు సేకరణకర్త, అమలాపురం

అప్పారావుకు నివాళి



నివాళులర్పిస్తున్న పాత్రికేయులు

అమలాపురం రూరల్: సీనియర్ జర్నలిస్ట్ అడపా అప్పారావు మృతికి అమలాపురం జర్నలిస్టులు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. గడియార స్తంభం సెంటర్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన మృతి ఉభయ గోదావరి జిల్లాల్లోని జర్నలిస్టు లోకానికి తీరనిలోటని సీనియర్ జర్నలిస్ట్ టీకే విశ్వనాథ్ అన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సును కోరే అప్పారావు మృతి బాధాకరమని జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు కొర్లపాటి ప్రదీప్‌కుమార్ అన్నారు. సీనియర్ జర్నలిస్టులు సుంకర ప్రసాద్, కాకిలేటి సూరిబాబు, నిమ్మకాయల సతీష్‌బాబు, ఉండ్రు ప్రసాద్, అరిగెల రుద్రశ్రీనివాస్ మద్దింశెట్టి త్రిమూర్తులు, మహ్మద్ బషీర్, పిండి శేషు, దొమ్మేటి వెంకట్ పాల్గొన్నారు.

సీజేఐపై దాడికి నిరసనగా న్యాయవాదుల దీక్ష

- దాడిని ఖండించిన ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు



అమలాపురంలో రిలే దీక్షా శిబిరంలో ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, న్యాయవాదులు



ఐ.పోలవరంలో రాకేష్ కిషోర్ చిత్రపటాలను దహనం చేస్తున్న మాల మహానాడు నాయకులు



యానాం బుద్ధా పార్క్‌లో నిరసన తెలుపుతున్న దళిత నాయకులు

అమలాపురం టౌన్: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) గవాయ్‌పై దాడి అంటే భారత రాజ్యాంగంపై దాడి జరిగినట్టేనని న్యాయవాది, ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. అమలాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టుల ప్రాంగణంలో న్యాయవాదులు గురువారం తలపెట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరానికి ఎమ్మెల్సీ సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ, సీజేఐపై దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీజేఐ గవాయ్‌పై జరిగిన దాడిని ఎమ్మెల్సీతో పాటు, న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. సీనియర్ న్యాయవాదులు డీబీ లోక్, పెయ్యల శ్రీనివాసరావు తదితరులు ప్రసంగిస్తూ.. దాడి ఘటనపై ఆందోళన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు చింతపల్లి అజయ్‌కుమార్, దొమ్మేటి వెంకటేశ్వరరావు, నందెపు చిన వెంకటేశ్వరరావు, మాకిరెడ్డి ఆదినారాయణ, కుడుపూడి త్రినాథరావు, సంసాని కమలాకర్, మట్టపర్తి కిరణ్ తదితరులు దీక్షల్లో పాల్గొన్నారు. ఈ దీక్షలు శుక్రవారం కూడా కొనసాగుతాయని న్యాయవాది అజయ్‌కుమార్ తెలిపారు.

చిత్రపటాల దహనం

ఐ.పోలవరం: సీజేఐపై చెప్పుతో దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. స్థానిక హైస్కూల్ సెంటర్ వద్ద రాకేష్ కిషోర్ చిత్రపటాలను దహనం చేసి నిరసన తెలిపారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సీహెచ్ విజయశ్రీకి వినతిపత్రం సమర్పించారు. పలువురు నేతలు మాట్లాడుతూ, సీజేఐపై దాడికి యత్నించిన వ్యక్తిని బార్ కౌన్సిల్ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా, దేశ బహిష్కరణ విధించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఇటువంటి మతోన్మాదుల వల్ల రాజ్యాంగ విలువలు మంటగలుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంఘ మండల అధ్యక్షుడు రేవు శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఒడ్డి గౌతం, రేవు యజ్ఞశ్రీ, సాధనాల బాబురావు, మట్టగగన వీరుడు, తాళ్లూరి ప్రసాద్, మోకా రవి, పండు చంద్రరావు, పులుపుకూర తణుకు తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘాల నిరసన

యానాం: సీజేఐ గవాయ్‌పై దాడి ఘటనపై యానాం ఎస్సీ, ఎస్టీ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తొలుత పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం బుద్ధా పార్క్ ప్రాంగణంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. యునైటెడ్ ఫోరం కార్యదర్శి గిడ్డి బలరాం, పండు సిద్ధార్థ కుమార్, తిరుకోటి నాగేశ్వరరావు, పోలుమూరి సత్యనారాయణ, యడ్ల కుటుంబరావు, సబ్బతి శ్రీనివాస్, పువ్వల వెంకట్రావు, ఎలిపే సుబ్బారావు, తిరుకోటి గోపి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన నిరసన దీక్షలు

ముమ్మిడివరం: సీజేఐ గవాయ్‌పై దాడి ఘటనకు నిరసనగా ముమ్మిడివరం బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రెండో రోజైన గురువారం విధులు బహిష్కరించి, రిలే దీక్షలు చేపట్టారు. కోర్టు భవనం ఎదుట బార్ ప్రెసిడెంట్ వడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కిశోర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, తిరికోటి శాంతిసుధ, బీర ప్రసాద్‌బాబు, దోనిపాటి ఆంజనేయులు, ఎంటీ ప్రసాద్, ఎండీ అలీహసన్, అయినవిల్లి వలీయాబాబా, పలివెల నరేష్, కోన అఖిల్‌రెడ్డి,, సీజీవీ రామారావు, గుత్తుల శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.